శ్రీ లక్ష్మీనరసింహా ప్రొడక్షన్స్

రాధమ్మ పెళ్లి



కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: దాసరి నారాయణరావు

నిర్మాతలు:

: తా రా గ ణ ం :

కృష్ణ - శారద

సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రేలంగి.

కామ్మినేని శేషగిరిరావు, చిట్టిబాబు, వీరయ్య.

గోకిన రామారావు, కోళ్ళ సత్యం.

రమాప్రభ, నిర్మల, మంజుల,

పండరీబాయి, రాజబాబు.

: గౌ ర వ న ట వ ర్గ ం :

రావుగోపాలరావు, శ్రీధర్, మురళీమోహన్,

దాసరి సత్యనారాయణమూర్తి.

: పం పి ణీ దా రు లు :

ఆంధ్ర : రఘురాం పిలింస్

(విడుదల : తా ర క రా మా)

సీడెడ్ : నవభారత్

నైజాం : శీతారామా ఫిలిమ్స్

(విడుదల : శ్రీ తా ర క రా మా)

మైసూరు : జి. ఎం. కంబైన్స్,

బెంగుళూరు.

-: కథా సంగ్రహం :-

'ఆడది కోరుకునే వరాలు రెండే రెండు – చల్లని సంసారం – చక్కని సంతానం''–అనేవి అందరికీ తెలిసిన విషయమే!

శారదమ్మ కూడా అలానే ఆశించింది – కాని విధి వక్రించి – భర్త దూరమైపోవడమేగాకుండా – సంఘం తన శీలాన్నే శంకించి – అపనిందలు మోపింది – దాంతో పుట్టిన ఊరు వదలి – తన బిడ్డ రాధమ్మతో గోదావరి తీరంలో మరో వూరులో ఊరికి దూరంగా తన జీవితాన్ని వెళ్ళబుచ్చుతోంది.

రాధమ్మ పెరిగి పెద్దదయింది – అమాయకంగా – చిలిపిగా వుండే ఆమెని పొందాలనీ మోజుపడ్డారు ఆ ఊరి ప్రెసిడెంటు. అతని బావమరిది నాయుడబ్బాయి – ఆ ఊరి పోస్టుగారు–'తండ్రీ ఎవరో తెలియని ఆమెకి పెళ్ళి చేయాలని ప్రయత్నించకు'' – అంటూ శారదమ్మకు సలహాలు చెప్పి – ఏదైనా రాధమ్మకు పెళ్ళిసంబంధంవస్తే–లేనిపోనివి కల్పించిచెప్పి–వాళ్ళను వెనక్కు పంపేవారు–రాధమ్మను పొందాలనే ప్రయత్నంలో ఒకసారి ముగ్గురూ అవమానపడ్డారు. దాంతో రాధమ్మ మీద అభాండాలు కల్పించి వారిద్దర్నీ ఊర్నించే తరిమివేయాలని చూశారు–కానీ, కోటయ్య వాళ్ళను ఆదుకొన్నాడు. పదిమంది ముందు నిజం బయటుపెట్టి వాళ్ళను తిట్టి తరిమేశాడు.

కోటయ్య భార్య ఎవడితోనో లేచిపోయిందన్న కారణంగా ఊళ్ళోవాళ్ళంతా అతన్ని అవమానిస్తూంటూరు – ఆ అవమానాలు భరించలేక త్రాగుడు అలవాటు చేసుకుని బాధపడుతున్న అతన్ని శారదమ్మ ఊరడించింది. మనిషిని చేసింది. ఆ విశ్వాసంతోనే అతను రాధమ్మను చెల్లెలిగా, శారదమ్మను తల్లిగా భావిస్తూ వాళ్ళకు అండగా ఉన్నాడు—

ఆ ఊళ్ళోనే వున్న దుర్గమ్మంటే – ఆమె భర్త సన్యాసయ్యకు–అతని మేనల్లుడు సింహాచలానికి అమిత భయం–ఏ విషయంలోను ఆమె మాట జవదాటరు–దుర్గమ్మ తన కూతురు సుభద్రను పట్నంలో యింజనీరింగు చదువుతున్న తన అల్లుడు మూర్తికి యిచ్చి పెళ్ళిచేయాలని

కోరిక - అవిషయంగా అల్లుణ్ని ఒకసారి తన యింటికి పంపమని-కృష్ణాపురంలో ఉన్న తన వదిన పార్వతమ్మకు ఉత్తరం వ్రాసింది—

మూర్తి చదువు ముగించుకొని యిల్లుచేరాడు - తల్లి పార్వతమ్మ బలవంతంతో దుర్గమ్మత్త ఊరు బయలు దేరాడు—

సిరిపురం చేరిన మూర్తికి రాధమ్మ కనిపించింది. ఆమె అమాయకత్వం, చిలిపితనం అతని హృదయాన్ని దోచుకుంది - అంతకుమించి ఆ తల్లీ కూతుళ్ళపై ఉన్న నీలాపనిందలు అతన్ని కరిగించేయి. తల్లికి తెలియపర్చకుండానే రాధమ్మను పెళ్ళిచేసుకోడానికి సిద్ధపడ్డాడు. కోటయ్య ఆధ్వర్యంలో గుళ్లో పెళ్ళికి ఏర్పాటుచేశారు.

మూర్తి రాధమ్మను చేసుకోబోతున్నాడన్న విషయం తెలిసిన దుర్గమ్మ మండిపడింది - తన కూతుర్ని కాదని ఎలా ఆ రాధమ్మను చేసుకుంటాడో చూస్తానని నాయు డబ్బాయిని తీసుకొని - ముహూర్తం సమయానికి గుళ్లో కెళ్ళి పెళ్ళి ఆపాలని ప్రయత్నించింది - కాని మూర్తి వాళ్ళందర్నీ ఎదిరించి - రాధమ్మ మెళ్ళో తాళికట్టాడు. శారదమ్మ ఆనందాశ్రువులు రాల్చింది.

దుర్గమ్మ తోకతొక్కిన తాచుపాములా పగతో ఊగి పోయింది.

తన కూతురి జీవితం అత్తగారింట్లో ఎలా సాగుతుందో అన్న భయం గుండెల్లో దాచుకొని-శారదమ్మ రాధమ్మను అత్తగారింటికి మూర్తితో సాగనంపింది—

మూర్తి, రాధమ్మల పెళ్ళి ఆపలేకపోయిన దుర్గమ్మ తన తప్పును ఒప్పుకున్నట్లు నటించి - వాళ్ళతోపాటు తనూ తన కూతురు సుభద్రతో వాళ్ల వెంట బయలు దేరింది.

తనకు తెలియకుండా కొడుకు పెళ్లిచేసుకొచ్చిన రాధమ్మను పార్వతమ్మ కోడలుగా స్వీకరిస్తుందా ?

పగపట్టినపాము దుర్గమ్మ - ఏం చేయాలని ప్రయత్నిస్తుంది ?

తన కూతురి జీవితం నాలుగు కాలాలపాటు చల్లగా ఉండాలని ఆశించిన శారదమ్మ ఏమౌతుంది ?

వెండితెరపై చూడండి—

పాటలు

పాట 1

రచన — పాడినవారు

డా॥ సి. నారాయణరెడ్డి — జావక

వల్లవి : పారే గోదావరిలా పరుగెత్తేదే వయసు
పొడిచే తొలి పొద్దులా పొరలులేనిదే
మనసు

చరణం : 1. గుండెలో సుడిగుండాలున్నా ! నిండుగ
నవ్వును ఏరు
పక్కలోన బురదవున్నా పచ్చగ నవ్వును
పైరు
ఏ వెతలున్నా ! ఏదేమైనా !
అలా అలా ! కిలా కిలా !
నవ్వేదే జీవితం ! ॥పారే॥

చరణం : 2. వేటకాడు పొంచుంటాడనీ గూటిలో
గువ్వ దాగదు
గొడ్డలి వేటు పడుతుందనీ కొమ్మ
ఎదగడం ఆగదు
ఏవరేమన్నా ! ఎదురేమన్నా !
అలా అలా గలా గలా
సాగేదే జీవితం ॥పారే॥

చరణం : 3. నిప్పు తొక్కితే కలిగేబాధ కట్టుకట్టితే
పోతుంది
పాము కరిస్తే ఎక్కే విషం పసరుతో దిగి
పోతుంది
కాని !
మనిషి కాటుకూ ! మందులేదని
తెలుసుకొని మసలుకొని
ఉంటేనే జీవితం ! ॥పారే॥

పాట 2

రచన — పాడినవారు

డా॥ సి. నారాయణరెడ్డి — జానకి

పల్లవి : ఆడది కోరుకునే వరాలు రెండే రెండు
చల్లని సంసారం
చక్కని సంతానం

చరణం : 1. కాపురమే ఒక మందిరమై
పతియే తన దైవమై
అతని సేవలో తన బ్రతుకే
హారతియై పోతే
అంతకుమించిన సౌభాగ్యం
ఆడదానికేముంది ॥ఆడది॥

చరణం : 2. ఇల్లాలే ఒక తల్లియై
చల్లని మమతల పాలవెల్లియై
తన పాపలాలనలో
తాను కరిగిపోతే
అంతకుమించిన ఆనందం
ఆ తల్లికేముంది
ఆ తల్లి కింకేముంది
॥ఆడది॥

పాట 3

రచన — పాడినవారు

డా॥ సి. నారాయణరెడ్డి — యస్. పి. బాలసుబ్రమణ్యం
యల్. ఆర్. అంజలి

పల్లవి : సంకురాత్రి అల్లుడూ ! సంకలెగరేసు
కొచ్చిండు
సందకాడదాకా ముడుసుకోని
కూకున్నాడు
మూతి ముడుసుకుని కూకున్నాడు
ఎందుకే ఓలమ్మో ఎందుకే

చరణం : వస్తానన్న బావమర్ది రాలేదని
తెస్తానన్న ర్యాలీ సైకిల్ తేలేదని
ఇస్తానన్న రిస్టువాచీ ఇస్తారో లేదోనని
॥సంకు॥

చరణం : కారు తీసుకు వద్దామంటే పెట్రోలు ధర
కొండెక్కింది
ర్యాలీ సైకిల్ ఇద్దామంటే ఒక కాలు
కురసని తెలిసింది
రిస్టువాచీ పంపిద్దామంటే కళ్ళకు మసకని
తెలిసింది
సైకిలిచ్చి చూడమను, రాకెట్‌లా
రాళ్ళల్లో దూసుకు పోతాడు.
రిస్టువాచీ కట్టమను, చీకట్లో టైం ఎంతో
చెప్పేస్తాడు.
అవి యిస్తేనే ఉంటాను !

లేకుంటే ?
ముడుసుకోని కూకుంటాను ॥సం॥

చరణం : వెన్నెల్లో తానే పక్కేసింది
ఆ పక్కమీద మల్లెపూలు పరిసేసింది
ఇన్ని సేసింది ఎంతకు రాదేమి
ముడుసుకోని కూకుందో సంకురాత్రి పి
ఏ మూలనో నక్కిందో సంకురాత్రి పిల్ల
ముడుసుకోనే కూకున్నాను
మూలనే కూకున్నాను
ఎందుకు కూకున్నానో చెప్పేదికాదు
చెప్పినా నీ కది తెలిసేదికాదు
॥సం॥

అయ్యోపాపం — అయ్యోపాపం
అయ్యోపాపం — అయ్యోపాపం
॥అయ్యో పాపం॥

పాట 4

రచన — పాడినవారు

డా॥ సి. నారాయణరెడ్డి — రమేష్‌నాయుడు

సాకీ : ఊరుకాదన్నా ! వాడకాదన్నా
కాకులే మరిచినా లోకులేం కూసినా

పల్లవి : అయ్యింది రాధమ్మ పెళ్ళి
వెళ్ళింది ఊరిడిచి బంగారు తల్లి
అయ్యింది రాధమ్మ పెళ్ళి !

చరణం : కాలు పెట్టిన సోటా పాలు పొంగాలనీ
కళ్ళతోటే అన్నాయి ఆవులు
తాను ఎళ్ళిన యింట కూటికేలోటూ రాదని
తలలూపి సెప్పాయి సేలు
అటు పోటులు లేని కాపురం కావాలనీ
చల్లంగ దీవించె తల్లి గోదారి ॥అయ్యింది॥

చరణం : కన్నమ్మ రాలేదు గడపదాటి
ఉన్నోరు పోలేదు పొలిమేరదాటి
నా అన్నవోళ్ళు రాలేరెవళ్ళూ
ఊరు దాటినా ఏరుదాటి రాలేరెవళ్ళూ
కడదాకా నీకు ఎవరమ్మ తోడూ
కట్టుకున్నోడు ఎదుటున్న దేవుడు
॥అయ్యింది॥

పాట 5

రచన : — పాడినవారు :

డా॥ సి. నారాయణరెడ్డి — రాజబాబు, రమాప్రభ

పల్లవి :

అతడు : కాకినాడ రేవుకాడ ఓడెక్కి
అంబాయి రేవుకాడ దిగుదామా

ఆమె : రాజమండ్రి స్టేషన్‌లో రైలెక్కి
అంబాయి స్టేషన్‌లో దిగుదామా. ||కాకి||

చరణం :

అతడు : వద్దు !
దారిలోని స్టేషన్‌లో తాతయ్య ఉంటాడు
జుట్టుపట్టుకుంటాడు ! గంటకొట్టమంటాడు

ఆమె : అయ్యబాబోయ్ !
అసలు సంగతంతా మా అమ్మతో చెబుతాడు
అమ్మో-అయ్యో-మనిద్దరిని కలవకుండ చేస్తాడు

అతడు : ఆఁ ! అందుకే— ||కాకి||
అనార్కలీ నువైతే అలీమునే నేను
దేవదాసు నేనైతే పార్వతివే నువ్వు
రోమియోను నేనైతే జూలియటువు నువ్వు
లైలావే నువైతే మజ్నూనే నేను
మేడలపై మిద్దెలపై గోడలపై ఓడలపై
మన బొమ్మలే ఉంటాయి.

ఆమె : ఆ బొమ్మలతోపాటు పెదముద్దులే ఉంటాయి

అతడు : హిందీ పోస్టర్ల మీద ఏ ముద్దులు ఉండవు
అందుకే వేషాలు హిందీలో వేద్దాం ||కాకి||

పాట 6

రచన : డా॥ సి. నారాయణరెడ్డి.

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : తాగుబోతు నయంరా తమ్ముడు
ఈ దగాకోరు, పుండాకోరు యెదవలకంటే
తాగుబోతు నయంరా తమ్ముడు
అందుకే మళ్ళీ మళ్ళీ తాగుతున్నాను

నా మందే గుండెలుపిండి మరీ మరీ
తాగుతున్నాను. ॥తాగు॥

చరణం : నెత్తిలోనే విషముంటుంది పాముకు
తోకలోనే విషముంటుంది తేలుకు
నిలువెల్లా విషమేరా నీచులకు
ఆళ్ళకు అందుకే చావురాదు యన్నాళ్ళకు
॥తాగు॥

చరణం : దేవుడేంచేస్తున్నాడో ఈ యదవలకేం ఎఱుకా
ఈ యదవలేం ఏడుస్తున్నారో ఆ వెర్రి
తండ్రికేం ఎఱుక
దిట్టంగా మందుకొట్టి ఆ దేవుడే దిగివస్తే
బట్టబయలవుతుందీ వూరకుక్కల కుళ్ళు
ఈ వూరి కుక్కల కుళ్లు. ॥తాగు॥

చరణం : తాగుబోతు తాగేది సారాయి. వుత్తసారాయి
దొంగనాయాళ్ళు తాగేదీ నెత్తురు
మనుష్యుల నెత్తురు – మంచోళ్ళ నెత్తురు.
మనుషుల నెత్తురుతాగే, ఆ పెద్ద
మనుష్యులకంటే
తాగి, తూగి, పడి, చెడి
తనకు తానుగా చచ్చే తాగుబోతు
నయంరా తమ్ముడు. ॥తాగు॥

: సాంకేతిక నిపుణులు :

సంగీతం : రమేష్‌నాయుడు
ఎడిటింగ్ : బాలు
కెమేరా : కె. ఎస్. మణి, (S. I. C. A.)
పాటలు : డా॥ సి. నారాయణరెడ్డి
నేపథ్యగానం : జానకి, యల్. ఆర్. అంజలి, రమాప్రభ, యస్. పి. బాల సుబ్రమణ్యం, రాజబాబు, రమేష్‌నాయుడు.
మేకప్ : ఎ. రామకృష్ణ
దుస్తులు : ఎ. రాజు
నృత్యం : రాజు, శేషు
పబ్లిసిటీ : ఈశ్వర్
ప్రెస్ పబ్లిసిటీ : మోహన్‌కుమార్
రికార్డింగ్
రీరికార్డింగ్ : కోటేశ్వరరావు (జెమిని)

స్టూడియో : విక్రమ్, భరణి.
డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫి: యమ్. కన్నప్ప, (S. I. C. A.)
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : ఐ. నాగేంద్రరావు
ప్రొడక్షన్ మేనేజర్ : గోపి
అసోసియేట్ డైరెక్టర్స్ : అంజిబాబు, కోటారెడ్డి.
స్టిల్స్ : మోహన్‌జీ. జగన్
ఆర్ట్ : రాజేంద్రకుమార్, రంగారావు
నిర్వహణ : గుండు సత్యనారాయణ మూర్తి
నిర్మాతలు : ఎమ్. కె. మావుళ్ళయ్య, రామతారకం.

కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం :
దాసరి నారాయణరావు.



